ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 27.11.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. సోమవారం నాడు ప్రారంభమయ్యే పార్లమెంట్ సమావేశాల్లో కీలకమైన బిల్లులు ప్రవేశపెడతామని పార్లమెంటరి వ్యవహారాల సాఖ మంత్రి కిరణ్ రిజీజు చెప్పారు.

2. తమిళనాడులో కార్తీక దీపానికి సంబంధించి తాము ఇచ్చిన ఆదేశాల ధిక్కరణపై సుప్రీంకోర్టు ఈరోజు ఆగ్రహం వ్యక్తం చేసింది.

3. 2030 నాటికి దేశంలో బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించాలని లక్ష్యం నిర్ణయించుకున్నట్లు కేంద్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి అన్నపూర్ణ దేవి తెలిపారు.

4. మహిళల ఆసియా హాకీ చాంపియన్స్ ట్రోఫి పోటీలో ఈరోజు రెండవ సెమీ ఫైనల్ మ్యాచ్ లో భారత్, మలేషియాతో తలపడుతోంది.

RIJIJU- PARLIAMENT SITTINGS

సోమవారం నుండి ప్రారంభం కానున్న నాలుగు రోజుల లోక్‌సభ సమావేశాల్లో ప్రభుత్వం ముఖ్యమైన శాసనపరమైన అంశాలను (బిల్లులను) తీసుకురానుందని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ఆయన, డిసెంబర్ 2 నుండి ప్రారంభమయ్యే రాజ్యసభ సమావేశాల్లో కూడా ఈ బిల్లులను ప్రవేశపెట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ విషయమై ప్రధాన రాజకీయ పార్టీల నేతలతో తాను చర్చలు జరిపానని, అన్ని రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి కూడా చేశానని ఆయన చెప్పారు.

ప్రవేశపెట్టబోయే బిల్లులపై జరిగే చర్చల్లో అన్ని రాజకీయ పార్టీల నేతలు, ప్రతి పార్లమెంటు సభ్యుడు మనస్ఫూర్తిగా పాల్గొనాలని రిజిజు కోరారు.

NSD

SC-DEEPAM:

కార్తీక దీపం ఉత్తర్వులను ఉల్లంఘించినందుకు గాను తమిళనాడు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీ, మదురై కలెక్టర్ ఇతరులకు సుప్రీంకోర్టు ఈరోజు కోర్టు ధిక్కార నోటీసులు జారీ చేసింది. అరుల్మిగు సుబ్రమణ్యస్వామి ఆలయ ధర్మకర్తల మండలిని సస్పెండ్ చేసిన అత్యున్నత న్యాయస్థానం, రేపు ఉచ్చిపిళ్లయార్ మండపంలో వెలిగించిన జ్యోతితో తిరుప్పరంకుండ్రం దీపతూణ్ వద్ద దీపం వెలిగించాలని ఆదేశించింది. తమిళనాడు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వ్యక్తిగతంగా హాజరుకావాలని ఆదేశిస్తూ, అధికారుల మధ్య జరిగిన ఇమెయిల్‌లు, ఫోన్ కాల్స్ సందేశాల వివరాలతో కూడిన అఫిడవిట్‌ను దాఖలు చేయాలని జస్టిస్ అరవింద్ కుమార్, జస్టిస్ విపుల్ ఎం. పంచోలీలతో కూడిన ధర్మాసనం ఆదేశించింది. కోర్టు ఉత్తర్వులను, ముఖ్యంగా కార్యనిర్వాహక అధికారులు ఉద్దేశపూర్వకంగా పాటించకపోవడాన్ని చూసీచూడనట్లు వదిలేయలేమని, దీనిని ఉక్కుపాదంతో అణచివేయాలని ధర్మాసనం స్పష్టం చేసింది. తమ ఉత్తర్వులను అమలు చేయడంలో తమిళనాడు పోలీసులు విఫలమయ్యారని పేర్కొంటూ, తమిళనాడులోని అరుల్మిగు సుబ్రమణ్యస్వామి ఆలయం తిరుప్పరంకుండ్రం కొండ భద్రతను సుప్రీంకోర్టు సీఆర్పీఎఫ్‌కు అప్పగించింది. తమ ఉత్తర్వులు అమలు కాకపోతే తాము నిశ్శబ్దంగా కూర్చోలేమని పేర్కొన్న కోర్టు, తమ ఆదేశాలు సంప్రదింపులకు ఆహ్వానం కాదని, అవి రాష్ట్రానికి, దాని అధికారులకు ప్రతి మతపరమైన సంస్థకు కట్టుబడి ఉంటాయని తేల్చి చెప్పింది. అధికారుల ప్రవర్తన ప్రాథమికంగా తమిళనాడులో పరిపాలనాపరమైన అరాచక పరిస్థితిని వెల్లడిస్తోందని కోర్టు వ్యాఖ్యానించింది. ఇటీవల, దీపతూణ్ వద్ద సాంప్రదాయ దీపాన్ని వెలిగించకపోవడంపై తమిళనాడు ప్రభుత్వం అత్యున్నత న్యాయస్థానానికి క్షమాపణలు చెబుతూ, అందుకు అరుల్మిగు సుబ్రమణ్యస్వామి ఆలయ అధికారులను నిందించింది. అత్యున్నత న్యాయస్థానం

అనుమతి ఇచ్చినప్పటికీ, నవంబర్ 24న తిరుప్పరంకుండ్రంలోని సాంప్రదాయ ఉచ్చిపిళ్లయార్ మండపంలో మాత్రమే కార్తీక దీపాన్ని వెలిగించారు తప్ప, దీపతూణ్ వద్ద వెలిగించలేదు.

NSD

SC-CASTE CERTIFICATE:

విడాకులు, పిల్లలను విడిచిపెట్టడం, దత్తత ఒంటరి మాతృత్వం వంటి సందర్భాల్లో తల్లి కుల గుర్తింపు ఆధారంగా పిల్లలకు కుల ధృవీకరణ పత్రాలను జారీ చేసేందుకు మార్గదర్శకాలను రూపొందించే సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని సుప్రీంకోర్టు ఈరోజు కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. ముఖ్యంగా పిల్లల సంరక్షణ తల్లి వద్ద ఉన్న సందర్భాల్లో ఈ అంశం ప్రాధాన్యతను సంతరించుకుంటుందని జస్టిస్ జాయ్‌మాల్య బాగ్చి జస్టిస్ వి. మోహనలతో కూడిన ధర్మాసనం పేర్కొంది. కుల ఆధారిత రిజర్వేషన్లు వలసలకు సంబంధించి రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పులలో పొందుపరిచిన సూత్రాలకు భంగం కలగకుండా, తండ్రి కులం ఆధారంగా పిల్లల కులాన్ని నిర్ధారించే ప్రస్తుత నియమానికి మినహాయింపు ఇవ్వవచ్చా అనే దానిపై కూడా ధర్మాసనం చర్చించింది. ఈ అంశాన్ని పరిశీలించాలని కేంద్రం తరపున హాజరైన అటార్నీ జనరల్ ఆర్. వెంకటరమణిని అత్యున్నత న్యాయస్థానం కోరింది. ఇందులో ఇమిడి ఉన్న చట్టపరమైన రాజ్యాంగపరమైన ప్రశ్నలను పరిష్కరించడంలో సహాయం చేయాలని ధర్మాసనం అటార్నీ జనరల్‌ను ఆదేశించింది.

NSD

UP PCS PRE EXAM CANCEL

ఉత్తరప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీపీఎస్సీ) పీసీఎస్-2025 ప్రిలిమినరీ పరీక్ష ఫలితాలను అలహాబాద్ హైకోర్టు రద్దు చేసింది. కొత్త ఫలితాలను సిద్ధం చేసి ప్రకటించాలని కమిషన్‌ను ఆదేశించింది. కోర్టు ఉత్తర్వుల ప్రకారం, యూపీపీఎస్సీ సవరించిన ఫలితాలను విడుదల చేసి, తదనంతరం ఎంపిక ప్రక్రియలోని మిగిలిన దశలను కొనసాగిస్తుంది. జస్టిస్ మనీష్ కుమార్ నిగమ్‌తో కూడిన ఏకసభ్య ధర్మాసనం ఈ తీర్పును వెలువరించింది. ఈ నిర్ణయం రిజర్వ్‌డ్ కేటగిరీలకు చెందిన అభ్యర్థులకు ఊరటనిస్తుందని భావిస్తున్నారు. నియామక ప్రకటనలోని కొన్ని నిబంధనలను సవాలు చేస్తూ నలుగురు పిటిషనర్లు ఈ కేసును దాఖలు చేశారు.

NSD

JAISHANKAR - IORA GENERAL DEBATE

ప్రపంచ వాణిజ్యం, ఇంధన భద్రత, అనుసంధానం ఆర్థిక శ్రేయస్సుకు హిందూ మహాసముద్రం కేంద్రబిందువని విదేశాంగ శాఖ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ ఈరోజు నొక్కి చెప్పారు. న్యూఢిల్లీలో జరిగిన ఇండియన్ ఓషన్ రిమ్ అసోసియేషన్ (ఐఓఆర్ఏ) మంత్రుల మండలి సమావేశంలో తన ప్రారంభోపన్యాసంలో డాక్టర్ జైశంకర్ మాట్లాడుతూ... ఇది అపారమైన వైవిధ్యం, అవకాశాలు ఉమ్మడి సవాళ్లతో కూడిన ప్రాంతమని పేర్కొన్నారు.

బైట్ - ఎస్. జైశంకర్ - విజన్ మహాసాగర్

'మారుతున్న ప్రపంచ క్రమంలో ఐఓఆర్ఏ స్థానాన్ని బలోపేతం చేయడం: బలమైన ప్రాంతీయ గళం' అనే అంశంపై జరిగిన ఐఓఆర్ఏ సాధారణ చర్చలో డాక్టర్ జైశంకర్ మాట్లాడుతూ... అంతర్జాతీయ చట్టాలను, ముఖ్యంగా UNCLOS నిబంధనలను తప్పక గౌరవించాలని అన్నారు. సముద్ర నౌకాయానం, నావికులపై జరిగే దాడులు ఎంతమాత్రం ఆమోదయోగ్యం కావని పేర్కొన్న విదేశాంగ మంత్రి, దీనిపై ప్రపంచవ్యాప్త స్పందన రావాలని పిలుపునిచ్చారు. ఉగ్రవాదం, మాదకద్రవ్యాల అక్రమ రవాణా లేదా అక్రమ, నివేదించబడని నియంత్రణ లేని చేపల వేటను ఎదుర్కోవడం అయినా, లేదా వాతావరణ మార్పులు విపత్తు పరిస్థితులకు స్పందించడం అయినా, ఐఓఆర్ఏ దేశాలు మరింత స్వావలంబన సాధించడంతో పాటు భాగస్వామ్య దేశాలతో సహకరించడానికి మరింత ఉత్సాహం చూపాలని ఆయన అన్నారు.

NSD

WCD MINISTER-BAL VIVAH:

దేశంలోని ప్రతి బిడ్డకు సురక్షితమైన బాల్యం, చదువుకునే అవకాశం లభించేలా ప్రభుత్వం కృషి చేస్తోందని కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి శాఖ మంత్రి అన్నపూర్ణా దేవి ఈరోజు పేర్కొన్నారు. 2030 నాటికి 'బాల్య వివాహ ముక్త భారత్' లక్ష్యాన్ని సాధించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆమె తెలిపారు. న్యూఢిల్లీలో 'బాల్య వివాహ ముక్త భారత్ అభియాన్' రెండో వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి ప్రసంగించారు. 2024లో ఇదే రోజున ప్రారంభమైన ఈ ప్రచారం, ప్రభుత్వ సమాజ సమష్టి కృషి ద్వారా బాల్య వివాహాలను నిర్మూలించడం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'మహిళా నేతృత్వంలోని

అభివృద్ధి' దార్శనికతకు అనుగుణంగా, భారతదేశ అభివృద్ధి ప్రయాణానికి మహిళలు నాయకత్వం వహిస్తున్నారని ఆమె అన్నారు. బాల్య వివాహాలను అరికట్టాలని ఈ ప్రచారం సమాజానికి గుర్తు చేస్తుందని ఆమె చెప్పారు. బాలికల విద్యయే బాల్య వివాహాలను నివారించడానికి అత్యంత ప్రభావవంతమైన మార్గమని చెబుతూ, 2030 నాటికి బాల్య వివాహ రహిత భారతదేశం లక్ష్యాన్ని సాధించడంలో పౌరులందరూ చురుకుగా పాల్గొనాలని ఆమె పిలుపునిచ్చారు. ప్రభుత్వ 'బేటీ బచావో బేటీ పఢావో' కార్యక్రమం సమాజంలో సానుకూల మార్పులను తీసుకువచ్చిందని మంత్రి స్పష్టం చేశారు. సుకన్య సమృద్ధి యోజన, బాలికలకు స్కాలర్‌షిప్‌లు, పోషణ్ 2.0, నవ్య 2.0 వంటి పథకాలు విద్యను ప్రోత్సహించడంలో వారిని స్వావలంబన దిశగా నడిపించడంలో ఎంతో దోహదపడతాయని ఆమె అన్నారు. బాల్య వివాహాల నిర్మూలనలో భారతదేశం చేస్తున్న కృషిని గుర్తిస్తూ, ఐక్యరాజ్యసమితి నవంబర్ 27వ తేదీని 'బాల్య, చిన్నవయసు, బలవంతపు వివాహాల అంతర్జాతీయ నిర్మూలన దినోత్సవం'గా ప్రకటించిందని అన్నపూర్ణా దేవి తెలిపారు.

NSD

REV GOYAL- INDIA- US DEAL

భారత్, అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం ప్రస్తుతం ఖరారవుతోందని, తుది దశకు చేరుకుందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. న్యూఢిల్లీలో ఈరోజు జరిగిన ఇండియా డెట్ క్యాపిటల్ మార్కెట్ సమ్మిట్‌లో వర్చువల్‌గా ప్రసంగించిన గోయల్, భారత్-యూరోపియన్ యూనియన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ఈ ఏడాది చివరి నాటికి సంతకాలు పూర్తయి, వచ్చే ఏడాది మార్చి లేదా ఏప్రిల్ నాటికి అమల్లోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

NSD

KERALAM RAIN:

కేరళలోని ఏడు జిల్లాలకు భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ఈరోజు ఎల్లో అలర్ట్ జారీ చేసింది, ఆయా ప్రాంతాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. రేపటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా పలు చోట్ల ఉరుములు, మెరుపులు బలమైన గాలులతో కూడిన వర్షాలు

కురిసే అవకాశం కూడా ఉంది. సముద్రం అల్లకల్లోలంగా ఉన్నందున కేరళ, లక్షద్వీప్ తీర ప్రాంతాల్లో ఈరోజు చేపల వేట కార్యకలాపాలను నిషేధించారు.

NSD

CRICKET- INDIA-NZ-2ND TEST

పురుషుల క్రికెట్‌లో, భారత్‌తో జరుగుతున్న రెండో టెస్టు తొలి రోజు ఆట ముగిసే సమయానికి న్యూజిలాండ్ క్రైస్ట్‌చర్చ్‌లో ఐదు వికెట్ల నష్టానికి 246 పరుగులు చేసింది. ఈరోజు ఆట ముగిసే సమయానికి టామ్ బ్లండెల్ 53 పరుగులతో, గ్లెన్ ఫిలిప్స్ 36 పరుగులతో క్రీజులో ఉన్నారు. భారత్ తరపున ఆకాష్ దీప్ రెండు వికెట్లు పడగొట్టగా, గుర్నూర్ బ్రార్, వాషింగ్టన్ సుందర్, అన్షుల్ కాంబోజ్ తలో వికెట్ తీశారు.

NSD

REV. WOMEN'S HOCKEY

భోపాల్‌లో జరుగుతున్న మహిళల ఆసియా హాకీ ఛాంపియన్స్ ట్రోఫీ తొలి సెమీఫైనల్లో చైనా 1-0 తేడాతో జపాన్‌ను ఓడించి ఫైనల్‌లోకి ప్రవేశించింది. టైటిల్ కోసం చైనా ఇప్పుడు రెండో సెమీఫైనల్ విజేతతో తలపడనుంది. రెండో సెమీఫైనల్లో ఆతిథ్య డిఫెండింగ్ ఛాంపియన్ భారత్, మలేషియాతో తలపడనుంది. భోపాల్‌లోని నాథూ బర్ఖేడాలో ఉన్న అంతర్జాతీయ క్రీడా సముదాయంలో రాత్రి 7 గంటలకు ఈ మ్యాచ్ జరగనుంది. లీగ్ దశలో భారత్ ఆడిన ఐదు మ్యాచ్‌ల్లోనూ విజయం సాధించి అద్భుత ప్రదర్శన కనబరిచింది. 15 పాయింట్లతో పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచింది. ఫైనల్ మ్యాచ్ రేపు రాత్రి 7 గంటలకు జరగనుంది. సెమీఫైనల్స్‌లో ఓడిపోయిన రెండు జట్లు రేపు సాయంత్రం 4:30 గంటలకు కాంస్య పతకం కోసం తలపడతాయి.

NSD

TAPAN DP-I 27.11.2026

RIJIJU- PARLIAMENT SITTINGS

Parliamentary Affairs Minister Kiren Rijiju has said that the government will bring significant legislative business in the Lok Sabha during its four day

sittings which is to begin from Monday. Talking to media in New Delhi ahead of the special sittings of both the Houses of Parliament, Mr Rijiju said that these legislations will be further introduced in the sittings of Rajya Sabha beginning on 2nd of December. Mr Rijiju said that he held discussions with the leaders of major political parties and has also appealed to all the political parties in this regard. Mr Rijiju also rejected the allegations of some MPs that the government does not follow established rules saying that the government can convene special sittings or session of Parliament for important legislative business and it has also been the practice earlier. Mr Rijiju also requested the leaders of all political parties and every Member of Parliament to engage wholeheartedly in the discussion on the bills to be introduced . He said, it is the responsibility of all Members of Parliament to ensure that the proceedings of both the Houses run smoothly.

(Byte- Kiren Rijiju)

<><> Anand 1344 Hrs

BISHAL EP-I 27.11.2026

SC-DEEPAM

The Supreme Court today issued a contempt notice to the Tamil Nadu Chief Secretary, DGP, Madurai collector and others over the violation of its Karthigai Deepam order. The Apex Court suspended the board of trustees of Arulmigu Subramaniaswamy temple and ordered lighting of lamp at Thiruparankundram Deepathoon tomorrow using the flame lit at Uchaipillaiyar mandapam.

Asking the Tamil Nadu Chief Secretary to appear personally, a bench of Justices Aravind Kumar and Vipul M Pancholi directed him to file an affidavit detailing emails, calls exchanged and messages exchanged between officials. The bench said, the wilful non-compliance of orders of the Court, especially by the executive authorities, cannot go unnoticed and it has to be dealt with an iron hand.

The Supreme Court also handed over the security of Tamil Nadu's Arulmigu Subramaniaswamy temple and Thiruparankundram hill to CRPF, citing the failure of the Tamil Nadu Police to implement its orders. The Court said it cannot sit in a silo if its order is not complied with and added that its order is not an invitation to negotiate as it binds the State, its

officers and every religious institution. The Court said the conduct of officers prima facie reveals a state of administrative chaos in Tamil Nadu.

Recently, the Tamil Nadu government apologised to the top court over the non-lighting of the ceremonial lamp at Deepathoon and blamed the Arulmigu Subramaniaswamy temple authorities for it. Despite the apex court's permission, the Karthigai Deepam was lit only at its customary Uchipillayar mandapam at Thirupparankundram on 24th November and not at Deepathoon.

<><><>Bhupendra/PTI/1540

BISHAL EP-I 27.11.2026

SC-CASTE CERTIFICATE

The Supreme Court today asked the Centre to examine the possibility of framing guidelines for issuing caste certificates to children based on their mother's caste identity in cases involving divorce, abandonment, adoption and single motherhood. A bench comprising Justices Joymalya Bagchi and V Mohana said that the issue assumes significance especially in cases where the mother has custody of the child. The bench also deliberated on whether an exception could be carved out to the established principle of determining a child's caste with reference to the father's caste, without disturbing the principles laid down in Constitution Bench judgments dealing with caste-based reservations and migration.

The Apex Court asked the Centre, represented by Attorney General R Venkataramani, to examine the issue. The bench asked the attorney general to assist it in addressing the legal and constitutional questions involved.

<><><>Bhupendra/PTI/1805

BISHAL:: KAMINI EP-I 27.11.2026

UP PCS PRE EXAM CANCEL

The Allahabad High Court has quashed the result of the Preliminary Examination of the Uttar Pradesh Public Service Commission (UPPSC) PCS-2025 and directed the Commission to prepare and declare a fresh result. As per the court's order, the UPPSC will issue a revised result and subsequently proceed with the remaining stages of the selection process. The judgment was delivered by a single-judge bench of Justice Manish Kumar Nigam. The decision is expected to provide relief to candidates

belonging to reserved categories.

The case was filed by four petitioners, including Sanjay Kumar, challenging certain provisions of the recruitment advertisement. After hearing the matter, the High Court had reserved its judgment on September 28, which has now been pronounced. The UPPSC PCS-2025 recruitment drive is being conducted to fill 814 posts.

<><><><>**SUSHIL CHANDRA TIWARI/LUCKNOW/MAIL/1753 HRS**

BISHAL EP-I 27.11.2026

JAISHANKAR - IORA GENERAL DEBATE

External Affairs Minister Dr S Jaishankar today said that attacks on maritime shipping and seafarers are simply unacceptable and called for a global response. Speaking at the IORA General Debate on 'A Stronger Regional Voice: Positioning IORA in a Changing Global Order', Dr Jaishankar said international Law, particularly UNCLOS, must be respected. He said IORA nations have to become more self-reliant as well as more enthusiastic about cooperating with partners, whether it is to counter terrorism, narcotics trade or illegal, unreported, and unregulated fishing, or response to climate events and disaster situations.

The External Affairs Minister said the Indian Ocean is particularly poised to address the challenges of a transforming global order. Recognizing the criticality of maritime trade to global growth, he stressed on the need to deliver on its safety and security. He added that the promising aspects of a transforming global order are deep interdependence, strong globalization and the benefits of international cooperation.

<><> SUPARNA/1748 HRS

BISHAL EP-I 27.11.2026

WCD MINISTER-BAL VIVAH

Women and Child Development Minister Annpurna Devi today said that the Government is working to ensure that every child of the country gets a safe childhood and an opportunity to study. She said that the Government is committed to fulfilling the goal of Bal Vivah Mukt Bharat by 2030. The Minister was speaking at an event to mark the second anniversary of Bal Vivah Mukt Bharat Abhiyaan in New Delhi.

The campaign, launched on the same day in 2024, aims to eliminate

child marriage through a whole of Government and whole of Society approach. Ms Devi said that women are leading the development journey of India, in line with Prime Minister Narendra Modi's vision of women-led development. She said that the campaign reminds society to stop child marriage. Highlighting that girls' education is the most effective means of preventing child marriage, she called on all citizens to actively participate in achieving the goal of a child marriage-free India by 2030.

The Minister underscored that the Government's Beti Bachao Beti Padhao initiative has brought positive changes in the society. She said that schemes including Sukanya Samriddhi Yojana, scholarships for girl children, Poshan 2.0 and Navya 2.0 will go a long way in promoting education, and making them self-reliant. Ms Devi said that recognizing India's efforts in eradicating child marriage, the United Nation has declared to observe 27th November as International Day to End Child, Early and Forced Marriage.

S/B-ANNPURNA DEVI

Speaking on the occasion, Delhi Chief Minister Rekha Gupta said that Bal Vivah Mukt Bharat is not just a government campaign, but a collective commitment to give every girl child in the country education, dignity and the opportunity to fulfill her dreams. Ms Gupta stressed that women who got married before the age of 18 have declined from 23.3 per cent in 2019-21 to 20.1 per cent in 2023-24. She highlighted that reservation of 33 percent seats for women in Parliament and State Assemblies will help to promote Prime Minister Narendra Modi's vision of women-led development. Delhi Chief Minister said that women should participate in policy-making, and become co-partners in taking the country forward. She announced that families involved in child marriage will not receive any benefits from the scheme of Delhi Government.

S/B-REKHA GUPTA

Minister of State for Women and Child Development, Savitri Thakur was also present on the occasion. The event reviewed progress under the Campaign, recognising the contribution of grassroots functionaries and stakeholders, while showcasing initiatives undertaken by States and Union Territories to strengthen efforts towards prevention of child marriage. It brought together representatives of States and Union Territories, Ministries and Departments, Child Marriage Prohibition Officers, Child Welfare

Committee members, civil society organisations and other stakeholders to reaffirm the collective commitment towards a Child Marriage Free India.

<><>RISHU/SUPARNA/1834 HRS

TAPAN DP-I 27.11.2026

REV GOYAL- INDIA- US DEAL

Commerce and Industry Minister Piyush Goyal today said that the trade deal between India and the United States is now being finalized and close to culmination. Speaking at the India Debt Capital Market Summit virtually in New Delhi, Mr Goyal said that the bilateral deal was held back due to some processes, but now is at its final stage. The Minister expressed hope that India- EU FTA will be executed and signed later this year and come into effect by March or April next year.

BYTE- PIYUSH GOYAL

Mr Goyal said that over the past five years, India has finalised nine Free Trade Agreements covering 38 developed countries, taking its preferential market access to economies with a combined GDP of 70 trillion dollars. He noted that another eight or nine agreements under negotiation could expand this to 85 trillion dollars. On the domestic economy, the Minister said that India has maintained its growth momentum despite global uncertainties, including conflicts, oil price shocks and tariff-related disruptions.

BYTE- PIYUSH GOYAL

Mr Goyal said that exports has reached approximately 570 billion dollars in the first seven months of the financial year, putting India on track to achieve its 1 trillion dollars annual export target. He noted that October exports touched a record nearly 90 billion dollars.

SHIVANG/1157 HRS

BISHAL:: KAMINI EP-I 27.11.2026
KERALAM RAIN

The India Meteorological Department has issued a yellow alert for seven districts in Keralam today, forecasting isolated heavy rainfall.

Thunderstorms accompanied by lightning and strong winds are also likely at isolated places across the state until tomorrow. Fishing activities have been banned along the coasts of Keralam and Lakshadweep today due to rough sea conditions.

<><<><>Anila Balakrishnan, Thiruvananthapuram/MAIL/1732 HRS

TAPAN MP-II 27.11.2026
CRICKET- INDIA-NZ-2ND TEST

In Men's Cricket, New Zealand finished the opening day of the second Test against India at 246 for five at stumps in Christchurch. Tom Blundell on 53 runs and Glenn Phillips on 36 runs were at the crease when stumps were drawn today. For India, Akash Deep claimed two wickets, while Gurnoor Brar, Washington Sundar and Anshul Kamboj picked up one wicket each. Earlier, Indian captain Shubman Gill won the toss and elected to bowl. India made just one change to their playing 11, handing Gurnoor Brar his Test debut in place of Prasidh Krishna. while New Zealand remained unchanged. The first Test between the two sides had ended in a draw. <><>

ANAND SAURABH/ANJALI/NET/1156

SHUKLA : GOPAL MP-II 27.11.2026

REV. WOMEN'S HOCKEY

The semi-final matches of the Women's Asian Hockey Champions Trophy will be played today in Bhopal. Hosts and defending champions India will face Malaysia at 7 PM. South Korea will take on Thailand at 2 PM, while Japan will play against China at 4:30 PM.

India topped the league stage with 15 points after winning all five matches. The team has scored 23 goals and conceded only four. Deepika is India's leading scorer with eight goals. She has also scored hat-tricks against Thailand and China. Captain Salima Tete and Navneet Kaur have also played important roles in the team's performance.

India defeated Malaysia 4-1 in their league match on November 19. However, Malaysia also secured a place in the semi-finals after defeating Thailand 4-0 in its last league match. The Indian women's team has won

the Women's Asian Champions Trophy in 2016, 2023 and 2024. India now has a chance to win its fourth title in Bhopal and become the most successful team in the tournament.

ABHINAV GOEL/BHOPAL/MAIL/0729